భారత దేశపు సర్వోన్నత న్యాయ స్థానం

నేర ఆరంభ అధికార పరిధి

రిట్ దరఖాస్తు (క్రిమినల్) నెం. 55 ఆఫ్ 2023

యమాల్ మనోజ్ భాయి ... అర్జీదారు(లు)

వర్సెస్

యూనియస్ అఫ్ ఇండియా ... ప్రతివాది(లు)

ఉత్తర్వు

భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్దందున తగు ఆదేశాలు కోసం ఈ కేసును గౌరవనీయులైన భారత ప్రధాన న్యాయమూర్తి ఎదుట ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించటమైనది.

..... జె (కృష్ణ మూర్తి)

..... జె (సంజయ్ కరోల్)

న్యూ ఢిల్లీ

04, మే, 2023

ప్రచురింపదగనది

భారత దేశపు సర్వోన్నత న్యాయ స్థానం

నేర ఆరంభక అధికారి పరిధి

రిట్ దరఖాస్తు (క్రిమినల్) నెం. 55 ఆఫ్ 2023

యమాల్ మనోజ్ భాయి **... అర్జీదారు(లు)**

వర్సెస్

యూనియస్ అఫ్ ఇండియా **... ప్రతివాది(లు)**

<u>తీర్పు</u>

కృష్ణ మురారి .జె మరియు సంజయ్ కరోల్. జె

కస్టమ్స్ చట్టం, 1962 – ఎస్ఎస్ ss.123, 127B - సెక్షన్.123 కింద పేర్కొన్న సీజ్ చేయబడిన వస్తువులు, అందుబాటులో ఉంటే సెక్షన్.127B కింద సెటిల్‌మెంట్‌కు పరిష్కారం - నిర్వహించబడింది: కృష్ణ మురారి, జె. కస్టమ్స్ ప్రాంతంలోని జప్తు కేసుల్లో, సె.123 వర్తించదు మరియు నిందితుడు సెటిల్‌మెంట్ పరిష్కారానికి అర్హులు - సురేష్ రహేజా కేసులో బాంబే హైకోర్టు ఆమోదించిన నిర్ణయం చట్టం యొక్క సరైన స్థానాన్ని తెలియజేస్తుంది - సంజయ్ కరోల్, జె. - ఎస్.127బి(1)కి సంబంధించిన నిబంధన ప్రకారం సెటిల్‌మెంట్ కమిషన్ అధికార పరిధి నుండి నిషేధించబడిన కొన్ని రకాల వస్తువులను, ఎన్ డిపిఎస్ చట్టానికి చట్టానికి సంబంధించిన వస్తువులను పేర్కొనడం జరిగింది. సెక్షన్ 123వ అధికరణ ప్రకారం పేర్కొన్న వస్తువుల పరిష్కారానికి వర్తించదు. అభిప్రాయ భేదాల దృష్ట్యా – తగిన ఆదేశాల కోసం భారత ప్రధాన న్యాయమూర్తి ముందు ఉంచాల్సిన విషయం- భారత రాజ్యాంగం – ఆర్టికల్ 21.

యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ సురేశ్ రహేజా అండ్ ఓర్స్. 2011 (267) ఇ .టి.ఎల్.487 (BOM.) - ఆమోదించబడింది.

లీలావతి బాయి వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ ఏఐఆర్ 1957 ఎస్సీ 521 : [1957] ఎస్ ఆర్.సి.721 – ప్రస్తావించబడింది.

కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ వర్సెస్ రామ్ నివాస్ వర్మ 2015 ఎస్ సీసీ ఆన్ లైన్ డెల్ 11542; కస్టమ్స్ కమిషనర్ వివినాష్ దావర్. & ఎ.ఆర్.ఎన్. 2015 SCC ఆన్ లైన్ డెల్ 13875; ఎఫ్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ జ్యోత్స్నా చికర్సల్ & ఎ.ఆర్.ఎన్. 2019 SCC ఆన్ లైన్ డెల్ 6574; అడిషనల్ కమిషన్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ అశోక్ కుమార్ 2016 (336) ఈఎల్టీ 224 (డెల్(; టాటా టెలీసర్వీసెస్ లిమిటెడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (మహారాష్ట్ర) 2006 (201) ఈఎల్టీ 529 – బిఒయం – ప్రస్తావించబడింది.

కస్టమ్స్ కమీషనర్ వీఅంబాలాల్.ఎం. (2011) 2 ఎస్.సి.సి.74 : [2010] 15 SCR 937; నార్తర్న్ కార్పొరేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1990) 4 ఎస్ సిసి 239 : [1990] 3 ఎస్ సిఆర్ 621; దలీప్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యూపీ అండ్ ఓర్స్. (2010) 2 SCC 114 : [2009] 16 SCR 111 – సూచించబడింది.

యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ సురేష్ రహేజా 2011 (267) ఇ.టి.ఎల్. 487 (బిఒయం.); కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ వి రామ్.

నివాస్ వర్మ 2015 ఎస్ సిసి ఆన్ లైన్ డెల్ 11542; కస్టమ్స్ కమిషనర్ వి అవినాష్ దావర్ మరియు ఏఎన్ఆర్. 2015 SCC ఆన్ లైన్ డెల్ 13875; కస్టమ్స్

కమిషనర్ వి జ్యోత్స్న చికర్సల్ మరియు ఏఎన్ఆర్. 2019 ఎస్ సిసి ఆన్లైన్ డెల్ 6574; కస్టమ్స్ కమిషనర్ వి. అశోక్ కుమార్ జైన్ 2013 (292) ఈఎల్టీ 32 (డెల్). – రిఫర్ చేయబడింది.

కేస్ లా రిఫరెన్స్

సంజయ్ కరోల్ జె. తీర్పులో

[1957] ఎస్ ఆర్.సి.721	రిఫర్ చేయబడింది	పేరా 40
[2010] 15 SCR 937	రిఫర్ చేయబడింది	పేరా 3
[1990] 3 SCR 621	రిఫర్ చేయబడింది	పేరా 30
[2009] 16 SCR 111	రిఫర్ చేయబడింది	పేరా 31

క్రిమినల్ ఒరిజినల్ పరిధి: రిట్ పిటిషన్ (క్రిమినల్) 55 అఫ్ 2023.

(భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం)

వి.ఎస్.నంకని, సీనియర్ అడ్వకేట్, ఆశిష్ బాత్రా, పిటిషనర్ తరఫు అడ్వకేట్.

కె.యం. నటరాజ్, ఎన్వెంకటరామన్., ఎజి.ఎస్., వత్సల్ జోషి, రాఘవ్ శర్మ, రజత్ శర్మ, ఎశర్మ.కె., ముఖేష్ కుమార్ మరోరియా, వి.సి. భారతి, రూపేష్ కుమార్, హెచ్రావు.ఆర్., ఎకౌల్.కె., రంజిత్ కాంత్, ఆకాంక్ష కౌల్, అడ్వకేట్లు.

కోర్టు యొక్క తీర్పు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి

కృష్ణమూర్తి. జె .,

1. కస్టమ్స్ చట్టం, 1962 (ఇక ముందు "కస్టమ్స్ యాక్ట్" అని ప్రస్తావిస్తారు) లోని XIV-ఎ అద్యానం లో ఉన్న నిబందనలు ప్రకారం వివాదాన్ని పరిష్కరించుకునెందుకు నిందితుడు యొక్క హక్కుల గురించి భారత రాజ్యాంగంలోని 21వ అధికరణ ప్రకారం చాలప్రాముక్యత గల అంశమైన వక్తిగత స్వేచ్చకు సంబంధించి ఈ రిట్ ధరఖాస్తుని భారత రాజ్యాంగం లోని 32 వ అధికరణ ప్రకారం దాకలు చేయబడింది.
2. రిట్ అర్జిదారు, ఒక ప్రవాస భారతీయుడు (క్లుప్తంగా, ఎస్.అర.ఐ) ది. 04.10.2022 నాడు ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్ట్ చేయబడ్డాడు. అర్జిదారు అధిక విలువ చేస్తే వస్తువులు అనగా గడియారాలు సుంకం చెల్లించకుండా తప్పించుకునేందుకు గ్రీస్ చానెల్ ప్రవేశ ద్వారం గుండా వెళ్లేందుకు ప్రయతించాడని ప్రతివాది యొక్క ఆరోపణ.
3. అర్జీదారు కస్టమ్స్ ద్వారా వస్తువులు దొంగ రవాణ చేస్తున్నాడనే అనుమానంతో అతన్ని యొక్క సమాన్ని క్షుణ్ణంగా పరీక్షిస్తే, ఏడు చేతి గడియారాలు, మరి కొన్ని ఇతర అధిక విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అర్జీదారు, కస్టమ్స్ చట్టంలోని సెక్షన్లు 132 మరియు 135 క్రింద నేరాలు చేసాడని ది.05.10.2022 నాడు అరెస్ట్ చేసారు. అరెస్ట్ తర్వాత అర్జీదారు, ప్రస్తుత రిట్ దరకాస్తు దాకలు చేస్తూ, తనకు ఇంట్లో వండిన ఆహారం తీసుకోవటానికి అనుమతి మంజూరు చేయటం కోసం ఆదేశాలు జారీ చేయాలనీ కోరారు.
4. అర్జీదారు, ఒక ప్రవాస భారతీయుడు, ది.06.10.2022 నుండి ఆయన భారతదేశం ధాటి ప్రయనించలేదు అందువల్ల ఆయన కస్టమ్స్ చట్టంలోని సెక్షన్ 127 ప్రకారంగా సెటిల్మెంట్ కమిషన్ ఎదుట హాజరై కస్టమ్స్ శాకకు చేలించాస్లిన బకాయిలు, వడ్డీని చట్ట ప్రకారంగా చెల్లించి వివాదాన్ని పరిష్కరించుకోవలసి వుంది. అయితే, కస్టమ్స్ అధికారులు పరిష్కార ప్రక్రియ నిమ్మితం నోటిసు పంపాలి, అందుక కోసం అర్జీదారు ఈ ఐ, ఎ దాకలు చేసాడు.

5. అర్జీదారు దాకలు చేసిన పై పేర్కొన్న ఐ.ఎ లో, కస్టమ్స్ కమీషనర్ కు పరిష్కార ప్రక్రియను మొదలు పెట్టేందుకు అర్జీదారుకు షోకాసు నోటీసు ఇవ్వవలసిందిగా ఈ కోర్ట్ ది.20.02.2023 నాడు ఒక ఏకపక్ష ఉత్తర్వ్య జారీ చేసింది.

6. పైన పేర్కొన్న ఏకపక్ష ఉత్తర్వ్యను అందుకొని దాన్ని ఉపసంహరిన్చుకోవాలి ప్రతివాది ఒక దరకాస్తు చేసుకొన్నాడు. సెటిల్మెంట్ కమిషన్ కు ఆ విషయం వినేందుకు అధికార పరిధి లేదంటూ, పలు కారణాలు లేవనెత్తారు. ఇరుపక్షాలు సుదీర్ఘ వాదనలు విన్నాక, ఆ ఏకపక్ష ఉత్తర్వ్యను, ది.20.02.2023 నాటి ఉత్తర్వ్యతో ఉపసంహరించబడినది.

7. ఈ న్యాయస్తానం ఇచ్చిన ఉత్తర్వ్యను ఉపసంహరించుకున్నాక, ఇరుపక్షాలు వాదనలు వినిపించారు, వాదనలు సందర్భంగా, అర్జీదారు అదనపు కారణాలు, దస్తావేజులు మరియు విన్నపాలు అర్జీ ద్వార పెట్టుకోవడం కోసం, బొంబాయి హైకోర్ట్ మరియు ఢిల్లీ హైకోర్ట్ తీర్పులు సంగర్షణ మా దృష్టికి తీసుకువచ్చాడ అటు తర్వాత ఇరుపక్షాలు ప్రజ్ఞ న్యాయవాదుల వాదనలు కేసు యొక్క యోగ్యతపై విన్నాక తీర్పు రిజర్వు చేసుకోబడింది.

8. రెండు హైకోర్ట్ తీర్పుల మధ్య ఉన్న సంగర్షణ మా దృష్టికి తీసుకోవస్తు, అర్జీదారు తరపున ప్రజ్ఞ న్యాయవాది వాదిస్తూ, రెండు హైకోర్ట్ తీర్పుల మధ్య సంగర్షణ పట్టించుకోకుండా వదిలేస్తే, కస్టమ్స్ చట్టం క్రింద అభియోగం మోపబడిన నిందుతులకు చాల హాని జరిగే అవకాసం వుందని మరియు వారికీ పరిష్కరం పొందే అవకాసం కోల్పోతారని అన్నారు.

<u>విశ్లేషణ</u>

9. కస్టమ్స్ చట్టంలోని పరిష్కారం అనే అంశాన్ని మేము క్రింద పేరాల్లో వివరంగా చర్చిస్తాం, కస్టమ్స్ చట్టం, సెక్షన్ 127 హెచ్ ప్రకారం నిందుతుడు అభియోగం నుండి మినహాయింపు మరియు దండన నుండి రక్షణ కల్పించే అవకాసం వుంది. అటువంటి హక్కును అస్పస్తత కప్పివేస్తే, నిర్బంధం లేకుండా హుందాగా జీవించే ప్రాధమిక హక్కులను నిందుతులు కోల్పోతారు మరియు కొంత మంది నిందుతులకు అనవసరంగా నిర్బందించిబడి, స్వేచ్చగా, హుందాగా బ్రతికే అవకాసం లేకుండా పోతుంది. ఇంకా, అటువంటి పరిస్థితులో ఒక

రకమైన కేసుల్లో, ఒకే విధమైన వాస్తవాలు మరియు పరిస్థితుల్లో వేర్వేరు న్యాయ నిర్ణయ అధికారులు విరుద్ధమైన అభిప్రాయలను వ్యక్తం చేసే అవకాసం వుంది.

10.సెక్షన్ 102, ఫైనాన్స్ (నెం.2) చట్టం, 1983 (ఆక్ట్ నెం.XXI ఆఫ్ 1998) ద్వారా కస్టమ్స్ చట్టం, XIV-ఎ అధ్యాయంలో, పన్ను ఎగవేతను గురించి పన్ను ఎగవేతదారుడు వెల్లడిస్తే, దాన్ని పరిష్కరించే ఉద్దేశంతో సెటిల్మెంట్ కమిషన్ ఏర్పాటు జరిగింది. అటువంటి వెల్లడి యదార్థంగా చేసినట్లైతే, పన్ను ఎగవేతదారుడుకి జరిమానా లేక దండన నుండి మినహాయింపు లభిస్తుంది. మొదటసారి చూస్తే, ఇటువంటి నిబందన వల్ల ప్రభుత్వానికి ఎటువంటి ప్రయోజనం లేదు, అపరాధ శిక్ష పరిమాణాలు తప్పించుకునేదిలా ఉందనిపిస్తుంది, కాని నిబందనలు లోతుగా పరిశీలిస్తే అలా కాదని అర్థమవుతుంది. పన్ను ఎగవేతదారులు పన్ను చెల్లింపు నిలిపివెత వల్ల, ఇతర నేరలలాగా కాకుండా దేశ ఆదాయంపై నేరుగా ప్రబావం చూపుతుంది. ఇటువంటి వివాదాలు నుండి ఉత్పన్నమయ్యే సంక్లిష్టతల వల్ల వాటి న్యాయ నిర్ణయానికి తరచుగా ఎక్కువ సమయం పడుతుంది. పన్ను వివాదాలు పరిష్కరించటానికి ఎక్కువ సమయం పట్టడంతో అది దేశ ఆదాయంపై ప్రత్యక్షంగా మరియు తత్ఫలితంగా దేశ సంక్షేమంపై ప్రబావం చూపిస్తున్న కారణంగా శాసన నిర్మాణ వర్గం ప్రయోజనకరమైన మరియు సమయాన్ని ఆదా చేయటం కోసం ఈ చట్ట నిబందన ద్వార ప్రభుత్వం పన్ను సొమ్ము తిరిగి పొందటంతో పాటు, అ పని చేయటం కోసం ఆయా వ్యక్తులకు ప్రోచ్చాకంగా ఉంటుందని ఆశించి ఈ యొక్క అంశాల నుండే సెటిల్మెంట్ కమిషన్ ఆవిర్భవించి మరియు ఈ నేపధ్యంలో సెటిల్మెంట్ కమిషన్ యొక్క పరిధి గురుంచి న్యాయ నిర్ణయం చేసేటప్పుడు ఈ విషయాన్ని మనసులో వుంచుకోవాలి.

<u>ప్రాధమిక అబ్యంతరం</u>

11. విచారణ సమయంలో, ప్రతివాది తరపున వాదిస్తున్న ప్రాజ్ఞ న్యాయవాది అభ్యంతరాన్ని లేవతెన్నారు, విచారణలో ఉన్న ఖైదీలకు ఇంట్లో వండిన భోజనం కొరకు ప్రధానంగా కోరిన పరిహారమునకు పరిమితము అవ్వాలని, అంతేగాని రెండు హైకోర్ట్ ల మధ్య ఉన్న

విరుద్ధమైన తీర్పులకు పరిష్కరించేందుకు, ప్రస్తుత న్యాయంశం పరిష్కరించేందుకు ఇది సముచిత వేదిక కాదన్నారు

12.ప్రస్తుత కేసులో, పైన పేర్కొన్న విధంగా, ఇరు పక్షాలకు చెందిన ప్రాజ్ఞా న్యాయవాదులు, కేసు యొక్క యోగ్యతలపై మరియు ఇందులో ఇమిడి ఉన్న శాసనాత్మక ప్రశ్నపై సుదీర్ఘ వాదనలు వినిపించారు. ఆక్షేపించిన న్యాయంశంలోని అస్పష్టత, రెండు హైకోర్ట్ లు ఇచ్చిన విరుద్ధమైన తీర్పులు వల్ల ప్రస్తుతం ఇలాంటి వాజ్యలను ఎదుర్కొంటున్న నిందుతుడు మరియు భవిష్యతులో ఇలాంటి వాజ్యలను ఎదుర్కోబోయే నిందుతుల యొక్క ప్రాధమిక హక్కులకు తీవ్ర హాని జరిగే అవకాశం వుంది.

13.ఈ పరిస్థితిలో, ఈ అంశంపై పార్టీలు, న్యాయస్తానం చాల సుదీర్ఘమైన సమయాన్ని వెచ్చించాలి, ఈ న్యాయస్థానం ఒక ప్రతేకమైన స్తానంలో ఉంది. ఈ సందిద్గత తొలగించటానికి అవసరమైన జ్ఞానం కలిగి ఉంది. ఈ సందిద్గత తొలగించే అవకాశాన్ని ఈ న్యాయస్థానం ఇప్పుడు వినియోగించకపోతే, భావిష్యతులో ఎదో ఒక తరుణంలో, ఇదే శాసనాత్మక ప్రశ్న ఈ న్యాయస్తానం ముందు ఎదురైనప్పుడు, మళ్ళి సుదీర్ఘమై సమయాన్ని వెచ్చించి ఈ పని పూర్తి చేయాల్సి వస్తుంది, అదే ముందుగా పరిష్కరించేయల్సినది న్యాయస్తానం తన అధికార పరిధి వినియోగించుకోకపోతే పెండింగ్ కేసులు ఇంకా పెరుగుతాయి, కక్షిదారులు దేశ వ్యాప్తంగా పెండింగ్ పెంచే అవకాసం ఉంది.

14.ప్రస్తుత రిట్ దరకాస్తు యొక్క నిర్వహణ యోగ్యతకు సంబంధించిన ప్రాధమిక అబ్యర్ధన వేరయినప్పుడు, ఈ న్యాయస్తానం యొక్క తీర్పుల పరంపరను అనుసరించి రిట్ అధికార పరిధి కేవలం కోరిన ఉపశమనానికి పరిమితం కాదని, న్యాయ ధ్యేయాలు తీర్చే నిమిత్తం, అసలు ఉపశమనాన్ని దాటి వెళ్ళవచ్చు. ఒకే న్యాయంశంపై రెండు హైకోర్ట్ లు విబిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేసినప్పుడు కేవలం సాంకేతికపరమైన అబ్యంతరాల వల్ల భారత రాజ్యాంగంలోని 32 వ అధికరణ ప్రకారంగా మా అధికారాలను వినియోగించటాన్ని అడ్డుకోనివ్వలేము.

15.రాజ్యం అనే అంగాన్ని నియంత్రణలు మరియు సమతుల్యతలు లేకుండా వదిలేస్తే, అది ఒక నిరంకుశ వ్యవస్తాగా మారి ప్రజల యొక్క పౌర మరియు వ్యక్తిగత స్వేచ్ఛలను పణంగా పెట్టె అవకాశం ఉన్నందున, 32 వ అధికరణకు అంత ప్రాముక్యతను ఇచ్చారు. రాజ్యం యొక్క ఈ ధోరణిని అదుపు చేసే నిమిత్తం, రాజ్యాంగ పథకం ప్రకారం రాజ్యంలోని ఒక అంగాన్ని అనగా న్యాయ వ్యవస్థకు, రాజ్యం యొక్క నిరంకుశమైన ధోరణుల్లో జోక్యం చేసుకునే అధికారాలు కలిగి ఉంది. రాజ్యంలోని ఒక అంగాంగ పని చేస్తున్నపటికి ఈ అంగం అనగా ఉన్నత న్యాయస్తానం ప్రజల యొక్క ప్రాధమిక హక్కులను భంగం కలగకుండా పరిరక్చిస్తుంది.

16.అంతే కాకుండా, భారత రాజ్యాంగం తను ప్రసాదించిన ఇతర హక్కులతో పాటుగా, పౌర మరియు వ్యతిగత హక్కులను అగ్రస్థానంలో ఉంచింది. ఈ పౌర మరియు వ్యతిగత హక్కులు, రాజ్యం నుండి కత్తిలా మరియు కవచంలా పరిరక్షించుకుంటేనే, రాజ్యాంగంలోని III భాగం ద్వారా ఆదర్శవంతమైన హక్కుల నుండి అమలు చేయదగ్గ హక్కులుగా తమ ప్రయాణాన్ని కొనస్గించాయి.

17.అటువంటి ఒక హక్కు రాజ్యాంగంలోని III భాగంలో ప్రజలకు రాజ్యం యొక్క నిరంకుశత్వం నుండి పరిరక్షించటం కోసం రాజ్యాంగంలోని 32 వ అధికారణగా ఉంది, అది ఇతర ప్రాథమిక హక్కుల సంరక్షించేందుకే రాజ్యాంగంలోని III భాగంలోని ఒక ప్రథమిక హక్కుగా కూడా ఉంది. 32 వ అధికరణ ద్వారా ప్రాథమిక హక్కులు, పౌర మరియు వ్యక్తిగత స్వేచ్ఛలను హరించే ఎ రాజ్యం చర్యలైన న్యాయస్థానం యొక్క పరిశీలనలో ఉంటాయి.

18.రాజ్యాంగ నిర్మాణ సభ చర్చల సమయంలో, ముసాయిద రాజ్యాంగంలోని అప్పటి 25 వ అధికారణగ ఉన్న 32 వ అధికరణ చర్చల్లో రాజ్యాంగ నిర్మాతలు ఆ అధికరణ దాని పరిధి మరియు అధికారాల పరిధిపై విస్తృతంగా చర్చించారు. ఈ చర్చల సమయంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 32 వ అధికరణ రాజ్యంగానికి ఆత్మ వంటిది చాల ప్రముకంగా చెప్పారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గారు ఈ విధంగా ఉట౦కించారు:

" సర్ ఇప్పుడు ఈ అధికరణ గురించి మాట్లాడిన అత్యధికులు ఈ అధికరణ ముక్యమైనదని, చాల ప్రాముక్యతగలదని గుర్తించినందుకు నేను చాల సంతోషించాను. ఎ అధికరణ లేకుండా మన రాజ్యాంగం నిష్ప్రయోజకమగునో ఆ అధికరణను పెర్కొనమనన్నడిగితే రాజ్యాంగం అత్యంత ముఖ్యమైన అధికరణ ఇదేనని చెబుతాను. దీనిని తప్ప మరే ఇతర అధికరణను పెర్కొనను ఇది మన రాజ్యాంగంనికి ఆత్మ వంటిది. మన శరీరానికి గుండె ఎలాగో, రాజ్యాంగంనికి ఆత్మ వంటిది. మన అధికరణ అటువంటిది మరియు ఈ సభ దాని ప్రాముఖ్యతను గుర్తుంచినందు

సంతోశిస్తునాను.

19.ఇంకా, ఫాదర్ జిరోమ్ డిసౌజ, రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యుడు భారత రాజ్యాంగంలోని 32 వ అధికరణ యొక్క ప్రాముఖ్యత ఈ విధంగా వివరించారు: " సర్, ఈ అధికరణ యొక్క అంతరార్థం, మొదటి పటనంలో స్పష్టంకావని ఈ సభ యొక్క దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సభ మరియు భవిష్యత్తులో ఈ దేశాన్ని ఈ సభ ద్వారా పరిపాలించే శాసన నిర్మాణ పర్గం. స్వీయ తిరస్కరణ లేక స్వీయ విరమణ ద్వారా ప్రసంసనీయంగా, గణనీయంగా, భవిష్యత్తులో ఎన్నుకోబడే పార్లమెంట్లు యొక్క పరిధి మరియు నియంత్రణ నుండి కొన్ని చట్టాలను మరియు కొన్ని సూత్రాలను అమల చేసే తమ అధికారాన్ని ఒక అతున్నత న్యాయ వ్యవస్థ ముందుంచారు. ఈ హక్కులను, ఆరోపణలు. లేక పార్టీ రాజకీయాలు యొక్క భావోద్వేగాలు, ఒడిదుడుకులు వల్ల ఏర్పడే మార్పులకు అతీతంగా ఉంచే ఉద్దేశంతో వారు ఈ రాజ్యాంగంలో చెప్పిన విధంగా ఏర్పడిన న్యాయ వ్యవస్థ పరిధిలో ఉంచారు. సర్, మనందరం నమ్మటం వల్ల మరియు ఈ అధ్యాయంలో చేర్చిన ప్రాధమిక హజ్జుల అంతరార్థం ఏమిటంటే ప్రతి మనిషి కొన్ని బదిలీ చేయజాలని హక్కులు కలిగి ఉంటాడని, వాటిని మానవులచే స్థాపించబడ్డ ఎ శాసన నిర్మాణ అధికార వర్గం ప్రస్నించజాలదని, ఆ విధంగా ప్రాథమిక హక్కులను పెంపొందించారు మరియు ఈ నిబందన ద్వారా సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొని పరిరక్చించుకోవచ్చును.

సర్, నేను చెప్పినట్లు, దీని యొక్క పర్యవసానం ఏమిటంటే ఒక వ్యక్తి యొక్క అవసరాలను, హక్కులను, అభ్యర్థనలను గుర్తించిన వ్యక్తుల యొక్క సామూహిక చర్యల నుండి రక్షణ పొందేలా ఉండాలి మరియు వ్యక్తిగత మూర్తిత్వం యొక్క పవిత్రత, అతని అంతరాత్మ ప్రతిపాదనలు జీవితం పట్ల దృక్పథం, ఆధ్యాత్మికతత్వంపై ఆధారపడి ఉంటాయని చెప్పటానికి నేను సాహసిస్తున్నారు. సర్, మన ప్రజలందరికి దృక్పదం కేవలం బౌతికమైతే తప్పు ఒప్పులను అత్యధిక ఓట్లతో
నిర్ణయించాల్సి వస్తే ప్రాథమిక హక్కులను, హైకోర్ట్ ముందుంచటంలో ఎటువంటి ప్రయజనం ఉండదు. ప్రజస్వామ్యం యొక్క సమగ్రమైన మరియు సంపూర్ణమైన నిర్వచనం వ్యక్తిగత పవిత్రత, మూర్తిత్వం మరియు అంతరాత్మపై ఈ హక్కులు ఉండటం కోసం ఈ హక్కులను మేము రూపొందించడం జరిగింది.

సర్, నేను చివరిగా విశ్లేషిస్తూ ఎమంటునాన్నంటే, ఈ ప్రాథమిక హక్కులకు ఒక సంపూర్ణ అధికారం మరియు స్థిరమైన అనుమతి పొందేలా చేయాలంటే, నైతిక సూత్రాలపై ఆధారపడి ఆ పరమాత్మను వేడుకివాలి, సర్, మహాత్మా గాంధీ గారు మరాపురని వాఖ్యల్లో, లౌకిక రాజ్యాంగం కావాలనే ఆకాంక్ష గురుంచి ప్రస్తావిస్తూ, మరియు అందులో పరమాత్మా పేరును ప్రస్తావించరాదని గట్టిగా చెప్పారు, " మీరు పేరును ప్రస్తావించరాదు కానీ ఆ విషయాన్నీ రాజ్యాంగం నుండి దూరం చేయరాదు". మరియు సర్ , ప్రాథమిక హక్కులు, వాటి యొక్క పర్యవసరాలు గురుంచి ఒప్పదల చేస్తూ అవి మనవ సంస్థలు మరియు మనవ శాసన నిర్మాణ వర్గం కంటే అతీతమైన ఒక శక్తి ముందు తల ఒగ్గి, ఈ హక్కులను గౌరవించాలి.

ఈ అధికరణ ద్వార సర్వోనత న్యాయస్థానానికి ఒక అధికారాన్ని, హోదా మరియు గౌరవాన్ని కల్పిస్తాము దాని వల్ల వారి నుండి మనం చిత్తశుద్ధి మరియు న్యాయ ప్రవర్తన వంటి ఉన్నతమైన లక్షణాలను ఆశించవచ్చు ఈ అధికరణ యొక్క పూర్తి అర్థాన్ని మనం రాజ్యాంగంలోని 103 వ అధికరణతో ప్రారంబమయ్యే భాగం దగ్గర గుర్తుపెట్టుకొని, మనం ఒక చిత్తశుద్ధి కలిగి, నిష్పాక్షికమైన న్యాయ వ్యవస్థ ఈ దేశంలో ఏర్పాటు చేసుకొనేందుకు ఏ

విధమైన చర్యలు తీసుకున్నామో పరిశీలించుకోవాలి. మనం ఆ భాగాన్ని పరిశీలించేటప్పుడు, ఈ హక్కులు గురుంచి గుర్తు చేసుకుందాం మరియు ఈ వివిధమైన నిబంధనలు న్యాయంగా మరియు నిర్భయంగా అమలు జరిగేల చూడాలి.

20.ఈ నేపధ్యంలో ముఖ్యంగా ప్రాథమిక హక్కుల ద్వారా హామీ ఇవ్వబడిన పౌర, వ్యక్తిగత స్వేచ్ఛలకు భంగం కలుగ చేస్తే ఆయా అంగాలతో వ్యవహరించేందుకు సుప్రీం కోర్ట్ ను సంసిద్ధం చేసారు.

21.ఇంకా, మా దృష్టికి, అడిషనల్ కమీషనర్ అఫ్ కస్టమ్స్ వర్సెస్ రామ్ నివాస్ వర్మ, కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ అవినాష్ దవార్ మరియు ఇంకొకరు, మరియు కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ జ్యోత్స్న చికేరసాల్ మరియు ఇంకొకరు, కేసుల్లో ఢిల్లీ హైకోర్ట్. బొంబాయి హైకోర్ట్ తీర్పుకు విరుద్ధంగా తీర్పు ఇచ్చినట్లు వచ్చింది, నా సవినయ అభిప్రాయం ప్రకారం, ఈ విషయంపై.

1. 2015 ఎస్.సీ. సీ ఆస్ లైస్ ఢిల్లీ 11542
2. 2015 ఎస్.సీ. సీ ఆస్ లైస్ ఢిల్లీ 13875
3. 2015 ఎస్.సీ. సీ ఆస్ లైస్ ఢిల్లీ 6574

ఎటువంటి అధికారిక తీర్పును ఈ న్యాయస్థానం ఇవ్వకపోవటం వల్ల చట్టంలోని ఈ అంశంపై అస్పష్టత కారణమైనది. ఈ అంశంపై చట్టంలో నిర్దిష్టత లేకపోవడం వల్ల వివిధ అధికార పరిదుల్లో ఉన్న, ఒకే రకమైన పరిస్థితుల్లో వ్యక్తులు భిన్నమైన ఫలితాలు పొందుతున్నారు.

22.అటువంటి పరిస్థితిలో, ఒకే రకమైన పరిస్థితుల్లోని వ్యక్తులు భిన్నమైన ఫలితాలకు బలౌతున్నప్పుడు, ఈ న్యాయస్థానం ఆ రెండు జట్ల తీర్పుల వల్ల ఏర్పడ్డ సందిగ్గతను తొలగించాలి, వాటి వల్ల సంగర్షణలను తొలగించాలి మరియు చట్టంలో ఒకడ్ స్పష్టత కల్పించాలి.

23.పైన చర్చించిన విధంగా, మేము ప్రతివాది అర్జీ యొక్క స్వీకరణ గురుంచి సాంకేతికపరమైన విషయాలను కూడిన ప్రాథమిక అభ్యంతరాలతో ఏకిభావించటం లేదు మరియు వాటిని తిరస్కరించటతమైనది.

<u>రెండు జట్ల పరస్పర విరుద్ధమైన హైకోర్ట్ తీర్పులు</u>

24.వాదనలతో బాగంగా కేసు యొక్క యోగ్యతల గురుంచి వాదిస్తూ, వాది తరపున ప్రజ్ఞ న్యాయవాది <u>యూనియస్ ఆఫ్ ఇండియా</u> వర్సెస్ <u>సురేష్ రహేజ మరియు ఇతర్లు</u>, తీర్పుపై బలంగా ఆధారపడ్డారు.

4 2011 (267) ఇ.ఎల్.టి (బొంబాయి)

పైన చెప్పిన తీర్పులో వాడి గ్రీస్ ఛానల్ ఎంట్రీ ద్వార సరుకులను దొంగ రవాణ చేస్తూ పట్టుబడ్డాడు. ఆక్షేపించిన సరుకులు ఈ కేసులో మాదిరిగానే కస్టమ్స్ కు చెందినా జాగాలోనే స్వాధీన పరచుకున్నారు. స్వాధీనం తరువాత, అర్జీదారుకు బకాయిలు చెల్లింపు నిమిత్తం కస్టమ్స్ చట్టం సెక్షస్ 127 ప్రకారంగా ఒక వెసులుబాటు కలిగించారు, కాని స్వాధీన పరచుకున్న సరుకులు కస్టమ్స్ చట్టం సెక్షస్ 123 లో చెప్పిన విధంగా, కస్టమ్స్ చట్టం సెక్షస్ 127 బి ప్రకారం కేసును పరిష్కరించుకోకుండా నిషేధం ఉంది. ఆ తీర్పులోని సంబధిత పేరాను ఈ క్రింద సంగ్రహించబడినది:-

“ సరుకులు ఎక్కడ నుండి ఉద్భవించాయనే విషయంలో, ఆభరణాలు మరియు గడియారాలు రెండింటికి సంబంధించి ఎటువంటి వివాదం లేదని గుర్తుపెట్టుకోవాలి. అందువల్ల ప్రతివాది చట్టంలోని సెక్షస్ 123 ప్రకారం తమ భాద్యతను నిర్వర్తించలేకపోయాడనే వాది యొక్క వాదన అర్థరహితమైనది సరకులు ఎక్కడి నుండి వచ్చాయనే విషయం వివాదాస్పదం కానప్పుడు, ప్రతివాదులు సెటిల్మెంట్ కమిషస్ నిర్ణయించినట్లుగా సెటిల్మెంట్ కమిషస్ యొక్క పరిధిని ఉపయోగించుకోవచ్చు మరియు సెక్షస్ 127 బి మినహాయింపు నిబంధన వారికీ ప్రతిబందు కాదు. సెటిల్మెంట్ కమిషస్ పైన పేర్కొన్న వాస్తవిక నేపథ్యంలో ఈ కేసులోని ప్రతివాదులు సెటిల్మెంట్ కమిషస్ ముందు

అర్జీదారులని, చట్టంలో సెక్షన్ 127 (బి) (i) ప్రకారం అన్ని షరతులను పాటించాలనే సెటిల్మెంట్ కమిషన్ యొక్క నిర్ణయం, ఈ వాస్తవిక నేపథ్యంలో సాధ్యమైన నిర్ణయంగానే భావించవచ్చు.

25.ఇదే విషయాన్నీ నిర్ణయించేటప్పుడు, బొంబాయి హైకోర్ట్, ఒక నిందితుడు కస్టమ్స్ జాగాలో పట్టుబడినప్పుడు, కస్టమ్స్ చట్టం, సెక్షన్ 127 ప్రకారం అదే చట్టంలో సెక్షన్ 123 లో పేర్కొన్న సరుకులపై నిషేధం అవసరమని మరియు నిందుతుడు సెటిల్మెంట్ పరిష్కారానికి అర్హుడని అభిప్రాయపడింది.

26.ఇందుకు భిన్నంగా, ప్రతివాది తరపున వాదిస్తున్న ప్రజ్ఞ న్యాయవాది, అడిషనల్ కమిషన్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ అశోక్ కుమార్ తీర్పుపై ఆధారపడ్డారు.

5 2016 (336) ఇ.ఎల్.టి 224 (ఢిల్లీ)

ఈ కేసులో వాది పెట్టుకున్న సెటిల్మెంట్ దరఖాస్తు నిర్వహణ యోగ్యత కలిగినది భావించినప్పటికీ, తీర్పులోని 10 వ పేరాలో, న్యాయస్థానం వాది వద్ద లబించిన సరుకుల యొక్క ప్రస్తావన కస్టమ్స్ చట్టంలో సెక్షన్ 123 లో లేనంత మాత్రాన, అదే చట్టంలోని సెక్షన్ 127 ప్రకారం నిషేదించబడలేదని వ్యాఖ్యానించింది పైన పేర్కొన్న తీర్పులోని సంబందిత పేరాను ఈ క్రింద సంగ్రహించాము.

“ ప్రస్తుత కేసు చట్టంలోని సెక్షన్ 127 బి (1) లోని ఎ నిబందనల పరిగణలోకి రాదనతంలో ఎటువంటి వివాదం లేదు. ఇంకో మాటగా చెప్పాలంటే, ఇది మినహాయింపు శ్రేణుల్లో ఏ కేసులోకి రాదు. ఇప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే అడిషనల్ కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ శ్రీ రామ్ నివాస్ వర్మ (ఉల్లేకించిన) కేసులో దిగుమతి చేసుకున్న సరుకులు సెక్షన్ 127 బీ (1) లోని మూడవ నిబందన పరిగణలో లేనందున, ఆ తీర్పును వాస్తవాలపై విశదీకరించటమైనది.

27.ఈ అస్పష్టత తొలగించటానికి మరియు రెండు జట్ల హై కోర్ట్ తీర్పుల యొక్క వివాదాన్ని పరిష్కరించాలంటే, మనం కస్టమ్స్ చట్టంలోని సెక్షన్ 123 మరియు సెక్షన్ 127 బి లను విశదీకరించాలి సౌలబ్యం కోసం, సంబందిత సెక్షన్ లను ఈ క్రింద సంగ్రహించాము.

123. కొన్ని సందర్భాలలో రుజువు భారం:

(1) ఎప్పుడైతే ఈ సెక్షన్ వర్తించే సరుకులను సహేతుకమైన నమ్మకంతో అవి దొంగ రావాణ చేయబడుతున్నాయని స్వాధీనం చేసుకున్నపుడు అవి దొంగ రవాణ చేయబడలేదు, అనే రుజువు భారం –

(ఎ) ఏ వ్యక్తి యొక్క ఆధీనం నుండి ఆ స్వాధీనం జరిగిందో-

(i) ఏ వ్యక్తి యొక్క ఆధీనం నుండు ఆ వస్తువులు స్వాధీనం చేసుకున్నారో అట్టి వ్యక్తి, మరియు

(ii) వస్తువులు ఆధీనంలో ఉన్న వ్యక్తి కాకుండా మరే ఇతర వ్యక్తి అయిన, ఆ వస్తువులు యొక్క

హక్కుదారునుగా అధికారం ప్రదర్శిస్తే, అట్టి వ్యక్తిపై కూడా,

(బి) మరి ఇంకే కేసులోనైన, స్వాధీనం చేసుకున్న సరుకులపై హక్కు ప్రదర్శిస్తే, అట్టి వ్యక్తిపై]

(2) ఈ సెక్షన్ బంగారానికి [మరియు అట్టి ఉత్పత్తిదారుల గడియరాలకు మరియు కేంద్ర ప్రభుత్వం చేత ప్రభుత్వ గెజిట్ ప్రకటన ద్వార పేర్కొన్న ఏ ఇతర శ్రేణి సరుకుల వర్తిస్తుంది.

127-B కేసుల పరిష్కారానికి దరఖాస్తు:

(1) ఎవరైనా ఎగుమతిదారుడు, దిగుమతిదరుడు లేక మరే ఇతర వ్యక్తి అయిన (ఇక ముందు ఈ అధ్యాయం ప్రకారంగా అర్జీదారునిగా ప్రస్తవించబడతాడు), తమ కేసు పరిష్కారం నిమిత్తం సెటిల్మెంట్ కమీషనర్ ముందు ఎవరైనా ఎగుమతిదారుడు, దిగుమతిదారుడు లేక మరే ఇతర వ్యక్తి అయినా (ఇక ముందు ఈ అధ్యాయం ప్రకారంగా అర్జీదారునిగా ప్రస్తావించ బడతాడు), తమ కేసు పరిష్కారం నిమిత్తం సెటిల్మెంట్ కమిషన్ ముందు దరఖాస్తు చేసుకో -వచ్చును. ఇందు నిమిత్తం ఏర్పాటు

చేసిన నియమాల ప్రకారంగా మరియు తమ పూర్తి మరియు నిజమైన సుంకం చెల్లించవలసిన బాధ్యత గురించి అంతకు ముందు సంబంధిత అధికారి ముందు వెల్లడి చేయనివి, తను ఆ సుంకం ఎందుకు చెల్లించాల్సి వస్తోందో తెలియజేయాలి, అదనపు సుంకం చెల్లింపుకై తన ఒప్పుకోలు మరియు అటువంటి ఇతర వివరాలను నియమాల్లో సూచించిన విధంగా సుంకం విధించ దగిన సరుకుల యొక్క వివరాలతో పాటుగా, తప్పుడు వర్గీకరణ, తక్కువ విలువ కట్టుట వలన తక్కువ మూల్యాంకనం జరిగిందని ఒప్పుదల మరియు మినహాయింపు ప్రకటన (లేక ఇంకేదైనా) మరియు అట్టి దరఖాస్తును ఇక్కడ చెప్పిన విధంగా పరిష్కరించాలి. అయితే అట్టి దరఖాస్తును క్రింది విషయాలను పరిశీలిస్తే తప్ప స్వీకరించతీరు.

(ఏ) దరఖాస్తుదారు సరుకుల ఎగుమతి మరియు దిగుమతికి సంబంధించి ప్రవేశ పత్రము, ఓట పరుట పట్టిక సమర్పించాక, ఆయా విషయాల బట్టి ప్రవేశపత్రాలిక లేదా ఓడ సరుకు పట్టికుడు సంబంధించి తగిన అధికారి ఒక షోకాజు నోటీసు జారీ చేయబడి ఉండాలి;

(బి) తమ దరఖాస్తులో ఒప్పుకున్న అదనపు సుంకం సొమ్ము మూడు లక్షలు దాటినప్పుడు మరియు .

(సి) సేక్షన్ 28 ఎబీ ప్రకారంగా విధించిన అదనపు కస్టమ్స్ పన్ను సొమ్ము వడ్డీతో సహా దరఖాస్తుదారు అంగికరించి చెల్లించనప్పుడు.

అంతేగాక ఈ సబ్-సెక్షన్ క్రింద సెటిల్మెంట్ కమిషన్, అప్పెలెట్ ట్రిబ్యునెల్ లేదా ఏదైనా న్యాయస్థానంలో గాని ఏవైనా కేసులు అనిర్ణత స్థితిలో ఉన్నట్లయితే ఎటువంటి దరఖాస్తులను స్వీకరించదు. అందుకు కూడ లోబడి సెక్షన్ 123 వర్తించే సరుకులకు సంబంధించినప్పుడు కూడ ఈ సబ్- సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు స్వీకరింపబడదు లేక మత్తు కారక ఔషధములు మరియు మానసిక ప్రభావకారక పదార్థముల చట్టము, 1985 (61 ఆఫ్ 1985) కి సంబంధించిన ఏదైనా నేరానికి సంబంధిం చిన సరుకులైనప్పుడు : అందుకు కూడ లోబడి కస్టమ్స్ టారీఫ్ చట్టం. 1975 (51 ఆఫ్ 1975) లో వర్గీకరించబడినట్టి ఏవైనా సరుకులకు సంబంధించి, ఈ సబ్- సెక్షన్ క్రింద ఏటువంటి దరఖాస్తు స్వీకరింపబడదు: (1 ఎ.) సబ్-సెక్షన్ (1) లో ఏమి ఉన్నప్పటికీ, సబ్-సెక్షన్ (A) ప్రకారం జూన్ 1 వ తారీఖు, 2007 లోపు దరఖాస్తు పెట్టుకున్నా, సెక్షన్ 127 సీ, సబ్-సెక్షన్-

ప్రకారం ఎటువంటి ఆర్డర్ జారీ చేయనప్పుడు, దరఖాస్తు దారు జూస్ 1 వ తారీఖు 2007 యుపై రోజుల లోపు నుండి అంగీకరించిన సుంకపు భారాన్ని చెల్లించకపోతే, పెట్టుకున్న దరఖాస్తు తిరస్కరించి. బడుతుంది.

28.సెక్షస్ 123, కిస్టమ్స్ చట్టం 1962, ప్రకారంగా ఒక నిందితుడు సరుకులను దొంగరవాణా చేస్తూ పట్టుబడినట్లైతే, సహజంగా బుజువు భారం ప్రాసిక్యూషస్ తరఫున ఉండాల్సినది, ప్రతివర్తన చెంది డిఫెస్స్ వారికి బదిలీ చేయబడుతుంది. సరళంగా చెప్పాలంటే, ఇటువంటి సందర్భాలలో, నిందితుడి నేరాన్ని ప్రాసిక్యూషస్ బుజువు చేసే భారం బదులు, నిందితుడు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవలసి వస్తుంది.

29.ఈ బుజువు భారం వినియోగం, నిందితులను నిర్దోషులుగా నిరూపించుకునే సంధర్భాలలో అమలు పరచవచ్చని మా అభిప్రాయం. ప్రస్తుత కేసులో, అర్జీదారు ఆక్షేపించబడిన సరుకులతో, కస్టమ్స్ జాగాలో పట్టుబడ్డాడు. అటువంటి పరిస్థితిలో నిందితుడు ఆక్షేపించిన సరుకులతో కస్టమ్స్ జాగాలో పట్టుబడటం వల్ల పట్టుబడటం వల్ల చట్ట విరుద్ధమైన చర్య చేస్తూ నిందితుడు నిర్దోషిగా ఉండే అవకాశం దాదాపుగా అసాధ్యం.

30.బుజువు భారం వినియోగం. లేదా బుజువు భార ప్రశ్న కస్టమ్స్ జాగాలో సరుకుల జప్తు జరిగే కేసుల్లో ఉపేక్షగా అనవసరం అటువంటి చర్చ కూడ తప్పనిసరి అని చెప్పే నిబంధన కూడ అనవసరం అవుతుంది. పైన చర్చించిన విధంగా కస్టమ్స్ జాగాలో జరిగిన సరుకుల జప్త చేసిన సందర్భాల్లో సెక్షస్ 123, కస్టమ్స్ చట్టం వర్తించదు మరియు బొంబాయి హైకోర్టు యొక్క సురేష్ తీర్పు ఉల్లేఖించి చట్టం యొక్క సరైన స్థితిని తెలియపరుస్తుంది . పైన పేర్కొన్న బొంబాయి హైకోర్టు యొక్క తప్పును అప్పీలు ద్వారా ఈ న్యాయస్థానం ముందు ఆక్షేపించినప్పుడు, ఈ న్యాయస్థానం ది. 14.04.2011 నాటి ఉత్తర్వు ద్వారా హైకోట్ట తప్పుతో ఏకీభవిస్తూ, రెవెన్యూ వారి అప్పీలును కొట్టివేసింది. ప్రస్తుత కేసులోని అంశాలు మరియు పరిస్థితులతో పైన చెప్పిన కేసుతో పోలి ఉండటం వల్ల 7. మాకు బలవత్తరమైన కారణాలు చెబుతూ వేరే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేము.

31. పైన వ్యక్తం చేసిన అంశాలు మరియు చర్చించిన అంశాల దృష్ట్యా బొంబాయి హైకోర్టు యొక్క సురేష్ తీర్పు (ఉల్లేఖించిన), న్యాయాంశాస్త్రి, సహేతుకంగా వ్యక్తపరచటం వల్ల, మేము ఆ తీర్పుతో ఏకీభవిస్తూ, దాన్ని ఆమోదిస్తుసాము.

32. రెండు హైకోర్టుల యొక్క తీర్పుల యొక్క సంఘర్షణ ముగించినప్పటికి, వ్యాఖ్యానం సందర్భంలో తలెత్తిన కొన్ని అంశాలను కూడా స్పష్టం చేయాలి. ప్రతివాది తరపున వాదించిన ప్రాజ్ఞా న్యాయవాది, కస్టమ్స్ చట్టం సెక్షన్ 77 ప్రకారం సుంకాలను ప్రకటించక పోవటం వల్ల సెటిల్మెంట్ కమీషన్ తన అధికార పరిధిని కోల్పోతుందని వాదించారు. ఈ వాదానాంశంపై స్పష్టత కలిగించటం కోసం ముందుగా రెడ్ ఛానల్ ప్రవేశ విధానం మరియు గ్రీన్ ఛానెల్ ప్రవేశ విధానం అనే లోపలికి ప్రయాణీకులను అనుమతించే రెండు పద్ధతులను ప్రధానంగా వెలుగు చూపాలి.

33. ఒక ప్రయాణికుడు. కస్టమ్స్ సరినిటాపణ ద్వారా ప్రవేశించటానికి అతని ముందు రెండు రకాల అనుమతులుంటాయి, అవి రెడ్ ఛానెల్ ప్రవేశ విధానం మరియు గ్రీన్ ఛానెల్ ప్రవేశ విధానం. ఒక ప్రయాణికుడు రెడ్ ఛానెల్ ప్రవేశ మార్గాన్ని ఎంచుకుంటే, ఆ ప్రయాణికుడు తన వద్ద ఉన్న సరుకులు సుంకం విధించతగినవి అంగీకరించినట్లని ఆ సరుకులు కస్టమ్స్ చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం సురకం విధించతగినవి అని ప్రకటించటం తప్పనిసరి.

34. ఒక ప్రయాణికుడు గ్రీన్ ఛానెల్ ప్రవేశ ద్వారం ఎంచుకున్నట్లైతే, రెడ్ ఛానెల్ ప్రవేశ ద్వారాన్ని ఎంచుకోకపోవటం వల్ల, తన వద్ద సుంకం విధించ తగిన సరుకుల ఏమిలేనట్లు పరిగణింపబడుతుందని మరియు అందువ కస్టమ్స్ చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం తన వద్ద సుంకం విధించగా సరుకులు “శూన్యం” అని అని ప్రకటించినట్లుగా పరిగనింపబడుతుంది.

35. అయినప్పటికీ, ఒక ప్రయాణికుడు గ్రీన్ ఛానెతి ద్వారా ప్రవేశానికి ఎంచుకుని, సుంకం విధించతగ్గ సరుకులు కలిగి ఉన్నట్లయితే అవి కస్టమ్స్ చట్టం ప్రకారం జప్తు చేయవచ్చు మరియు శిక్షార్హమైనది . ఉపేక్ష చే కస్టమ్స్ చట్టం ప్రకారం శిక్షార్హ మవటంతో పాటుగా సెటిల్ మెంట్ చేసుకునే సదుపాయం కూడ అదే చట్టం ప్రకారం కలిగి ఉంది . అటువంటి సంద్భంలో, ముద్దాయి చట్టపరంగా శిక్షార్హమైనప్పుడం వేటు వేసే అవకాశం లేదు, ఎందువల్లనంటే, అతనికి అదే చట్టం ప్రకారం లబ్ధి పొందే అవకాశం లేదు

36. కస్టమ్స్ చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం ప్రకటన చేయకపోతే, ప్రవేశం కోరే ప్రయాణికుడు . మా యొక్క అభిప్రాయం ప్రకారంగా, గ్రీస్ ఛానెల్ ప్రవేశం చేసినప్పుడు చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం సరుకులకు సంబంధించి "శూన్యం" ప్రకటన చేసే అర్హతను కోల్పోయినప్పుడు, సెటిల్ మెంట చేసుకునే నిబంధన అసందర్భంగా మరియు క్రియా శూన్యం అవుతుంది ఎందుకంటే ముద్దాయి ఎప్పటి సెటిల్మెంట్ యొక్క ప్రయోజనాలు పొందలేడు కాబట్టి.

37. అందువలన, పైన చర్చించిన విధంగా, మాకు ఆటువు వ్యక్తి సెటిల్మెంట్ చేసుకునే అవకాశాన్ని ఎందుకు వదిలి వేసాడో అర్థం కాలేదు మరియు ప్రతివాది యొక్క అభ్యంతరాన్ని మేము తిరస్కరిస్తున్నాము .

38. అటుపై మేము చివరిగా మా పరిశీలన అవసరమైన చివరి అంశాన్ని పరిశీలిస్తాము. ప్రతివాది తరఫున వాదించిన ప్రాజ్ఞ న్యాయవాది, వేరేవ్యక్తి యొక్క ప్రోద్దలంతో ఆక్షేపించబడిన సరుకులను దిగుమతి చేసుకునే వ్యక్తి స్మగ్లర్ అని మరియు అందు వలన, అటువంటి కేసులో నెటిలెమెంట్ కమీషన్ సంప్రదించలేమని వాదించారు.

39. ప్రతివాదుల తరపున వాదిస్తున్న ప్రాజ్ఞ వ్యాయవా యొక్క ఈ వాదన చట్టరీత్యా సబబు కాదని మా అభిప్రాయం. టాటా టెలీసర్వీసెస్ (మహారాష్టా) లిమి -డ్ వర్సెస్ యూనియస్ ఆఫ్ ఇండియా 2006 లో బొంబాయి హైకోర్టు, ఇలాంటి అంశం విచారించినప్పుడు, ఈ కోర్ట్ యొక్క రాజ్యాంగ ధర్మాసనం తప్ప లీలావతి భాయి వర్సెస్ మైసూరు రాష్ట్రాం, చట్టంలోని సెక్షన్ 127 బి

6 (201) ఈఎల్ టీ 529 బొంబాయి

7 ఏ.ఐ.ఆర్ 1957 ఎస్.సీ 21

పేర్కొన్న "లేక ఇతరత్రా" అనే పదబందాన్ని విస్తృతమైన వివరణ ఇచ్చారు మరియు దొంగ రవాణా, మోసం లేదా ఉద్దేశ్యపూర్వక తప్పుడు ప్రకటన చేసిన వ్యక్తి. పెటల్మెంట్ కమిషన్ యొక్క అధికార పరిధిని ఉపయోగించవచ్చని అభిప్రాయపడింది. బొంబాయి హైకోర్ట్ వెలువరించిన తీర్పులోని సంబంధిత పేరాను ఇక్కడ పునరుద్దరిస్తున్నాము :

"46 --- - ఇందుకు విరుద్ధంగా, కస్టమ్స్ చట్టంలో, దరఖాస్తుదారుడు షోకాజ్ నోటీసు ఇచ్చినప్పుడు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన ఉన్నది, మేము ఇంతకు ముందు సూచించిన విధంగా, అది జప్తుకి కూడ వర్తిస్తుంది అనగా: మోసం, దొంగరవాణా లేదా ఉద్దేశ్యపూర్వక తప్పుడు ప్రకటన

చేసిన వ్యక్తి మాత్రమే అటువంటి షోకాజ్ నోటీసు అందుకుంటాడని మరియు దరఖాస్తు చేసుకోవటానికి ముందు షోకాజ్ నోటీసు తప్పనిసరి - ---- "

41. ఇంకా, పైన పేర్కొన్న బాంబాయి హైకోర్టు తీర్పును సుప్రీమ్ కోర్ట్ లో అప్పీలు ద్వారా ఆక్షేపించబడినది మరియు దాన్ని ఈ న్యాయస్థానం ది. 03.08.2011 నాటి ఉత్తర్వు ద్వారా కొట్టవేస్తూ, హైకోర్ట్ తప్పని మరింత బలపరిచింది.

42. పైన చర్చించిన అంశాల ఆధారంగా, ప్రతివాది తరపున ఈ వాదన కూడ తిరస్కరించతగినదీని మా అభిప్రాయం .

<u>ముగింపు</u>

43. వాది తరఫున అదనపు వాదనల ద్వారా కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ వాదికి షోకాజ్ నోటీసు పంపినట్లుగా మా దృష్టికి తీసుకు వచ్చారు . ఇప్పటికే, షోకాజ్ నోటీసు ఇచ్చి ఉండటం చేత ఈ సందర్భంలో మా జోక్యం అవసరం లేదు. సెటిల్మెంట్ నిమిత్తం వాది ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నట్లయితే, సెటిల్మెంట్ కమీషన్ కేసు యొక్క యోగ్యతలపై ఆధారపడి మరియు కస్టమ్స్ చట్టం సెక్షన్ 127H ప్రకారంగా న్యాయాంశలు మరియ ప్రక్రియలకు అనుగుణంగా పరిష్కరించాలి. అయినప్పుట సెటిల్మెంట్ కమిషన్ తగినదిగా భావిస్తే, " కమీషన్ (దర్యాప్తు) యొక్క సమగ్ర నివేదికను సెటిల్మెంట్ కమీషన్, షోకాజ్ నోటీసు, వన్ టైమ్ సెటిల్మెంట్ నిమిత్తం ఇచ్చిన తర్వాత కూడ కోరవచ్చును.

44. కేసు యొక్క యోగ్యతలపై మేము ఎటువంటి అభిప్రాయాలు చేయదలచుకోలేదు మరియు ఆ విషయాన్ని సెటిల్మెంట్ కమీషన్ పరిశీలనకే వదిలి పెడుతున్నాము .

45. తదనుగుణంగా రిట్ పిటిషన్. దానితో పాటుగా దాఖలైన దరఖాస్తును, పరిష్కరించటమైనది.

....., జె (కృష్ణ మురారి)

న్యూ ఢిల్లీ

04, మే, 2023

అనువాదం : డాక్టర్ . గొల్లపూడి కల్యాణి

ప్రచురించతగినది

భారత సుప్రీం కోర్ట్ లో

నేర ఆరంభ అధికార పరిధి

రిట్ దరఖాస్తు (క్రిమినల్) వెం: 55 ఆఫ్ 2013

యామల్ మనోజ్ భాయ్ ఆర్జీదారు ..... అర్జీదారు

వర్సెస్

యూనియస్ ఆఫ్ ఇండియా - ..... ప్రతి వాదులు

<u>తీర్పు</u>

1- నేను నా గౌరవనీయ సోదడుడు, గౌరవనీయే జస్టిస్ కృష్ణ మురారి గారు వ్యక్త పరిచిన అభిప్రాయాన్ని పరిశీలించాను. గౌరవప్రదంగా, నేను వారితో ఏకీభవించలేకపోతున్నాను ; అందువలన నేను నా యొక్క నిర్ధారణ లను విడిగా వ్రాస్తున్నాను.

2. మా ముందు రెండు అంశాలు పరిశీలనకు వచ్చాయి : ఒకటి, కస్టమ్స్ చట్టం 1962 ప్రకారం పొందుపరిచిన సెటిల్మెంట్ పరిష్కారం, అదే చట్టంలో పేర్కొన్న స్వాధీన పరచుకున్న సరుకుల విషయంలో వర్తిస్తుందా లేదా? రెండు, ఈ పరిస్థితులలో, భారత రాజ్యాంగంలోని 32వ అధికరణ ప్రకారం అధికారాలు వినియోగించటం సముచితమా?

కస్టమ్స్ చట్టం యొక్క స్వబావం, ఉద్దేశం మరియు పథకం

3. సముద్ర కస్టమ్స్, నేల కస్టమ్స్ మరియు ఆకాశపు కస్టమ్స్ అన్నింటిని ఒక సమగ్ర చక్కగా ఏకీకృతం చేసే ఉద్దేశ్యంతో కస్టమ్స్ చట్టం 1962, (ఇకముందు చట్టం క్రింద ప్రస్తావించబడుతుంది.) రూపొందించ బడినది. ఈ చట్టం దొంగరవాణా చేస్తున్న పరుకులు మరియు ఖజానాకు గండి పెట్టే చర్యలను కఠినంగా మరియు త్వరతగతిగా పరిష్కరించేందుకు రూపొందించబడినది. ఈ చట్టం, ఏవైనా పరుకులు చట్ట విరుద్ధంగా దిగుమతి చేసుకున్నప్పుడు ఆ సరుకుల జప్తు మరియు జరిమానాలు విధించేందుకు రూపొందించారు (క్రమిషనర్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ ఎం. అంబాలాల్, (2011) 2 ఎస్ .సి.సి 74 (ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం)

4. శాసన నిర్మాణ వర్గం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ చట్టం రూపొందించటానికి అర్థం చేసుకోవాలంటే దాని యొక్క పథకం గురించి ఇక్కడ వేర్చించటం చాల అవసరం.

5. చట్టంలోని IIవ అధ్యాయం ప్రకారం : కస్టమ్స్ అధికారుల నియామకం మరియు వారి అధికారాల గురించి సంబంధించినది.

6. III వ అధ్యాయం కస్టమ్స్ నౌకాశ్రయాలు మరియు విమానాశ్రయాల నియామకాలు, సరుకుల దిగుమతి మరియు సరుకుల ఎగుమతి సందర్భంలో పాటించాత్సన చర్యలను విశదీకరిస్తుంది .

7. IVవ అధ్యాయం కేంద్ర ప్రభుత్వానికి దేశ భద్రతను కాపాడటం కోసం మరియు దొంగరవాణా నిరోధించటం కోసం అందులో పేర్కొన్న ప్రయోజనాల నిమిత్తం సరుకుల ఎగుమతి మరియు దిగుమతిని నిషేదించేందుకు అధికారం కల్పిస్తుంది.

8. IV-ఎ వ అధ్యాయం అక్రమ సరుకుల దిగుమతి మరియు వాటి రవాణా గుర్తింపు గురించి పొందు పరుస్తుంది.

9. V వ అధ్యాయం కస్టమ్స్ సుంకాల విధింపు మరియు దానికి సంబంధించి మినహాయింపుల గురించి విశదీకరిస్తుంది.

10. VII వ అధ్యాయం దిగుమతి మరియు ఎగుమతి చేసే సరుకుల అనుమతి పత్రం గురించి సంబంధించి నది. ఈ అధ్యాయం సరుకులకు అనుమతి ఇవ్వనప్పుడు పాటించాల్సిన విధివిధానాన్ని తెలియచేస్తుంది.

11. XIవ అధ్యాయం సామాను, దిగుమతి లేదా ఎగుమతి చేసుకున్న సరుకులు, దానికి సంబంధించి ఆవసరమైన వెల్లడి లాంటి ప్రత్యేక నిబంధనల గురించి విశదీకరిస్తుంది. సెక్షన్ 83 దిగుమతి లేక ఎగుమతి చేసుకున్న సరుకులపై సుంకం రేటు మరియు సుంకం విధించటానికి అనుమతిస్తుంది.

12. XIII వ అధ్యాయం తనిఖీలు, జప్తు మరియు అరెస్టుకి సంబంధించిన అధికారాల గురించి తెలియ జేస్తుంది. ఈ అధ్యాయంలో, కస్టమ్స్ అధికారికి ఒక వ్యక్తి తప్పుడు ప్రకటన చేసినా (సెక్షన్ 132), కస్టమ్స్ అధికారిని అడ్డుకున్నా (సెక్షన్ 133) లేక కస్టమ్స్ సుంకం ఎగవేత (సెక్షన్ 135)

చేసినప్పుడు సెక్షన్ 105 ప్రకారం అరెళ్ళు చేసే అధికారం ఉంది. అంతే కాకుండా, సెక్షన్ 108 బి సరైన అధికారి ఆదేశాల మేరకు సమాచారం అందించనప్పుడు శిక్షార్హం అవుతుంది.

13. XIVవ అధ్యాయం సరుకులను జప్తు చేయటం మరియు జరిమానాలు విధించటాన్ని అనుమతిస్తుంది. సెక్షన్లు 111 మరియు 12 క్రింద జప్తుకు, జరిమానా విధించతగిన సరుకుల జాబితాను పొందు పరిచాడు . సెక్షన్ 123 కొన్ని జప్తు చేసిన సరుకులకు సంబంధించి ఋజువు భారాన్ని ప్రతికూలం చేస్తుంది .

14. XIV-ఎ అధ్యాయం కేసుల పరిష్కార యంత్రాంగం కలికి ఉంటుంది.

15- చట్టం లోని XVI అధ్యాయం కస్టమ్స్ చట్టంలోని నేరాలు మరియు అభియోగాల గురించి తెలియ చేస్తుంది. ఈ అధ్యాయం కొన్ని నేరాలకు జరిమానాగా జైలు శిక్ష విధిస్తుంది. అవి ఏవి అనగా : కస్టమ్స్ కి సంబంధించి తప్పుడు ప్రకటన చేయటం (సెక్షన్ 132 ; 1 సంవత్సరం వరకు శిక్ష పడవచ్చు), కస్టమ్స్ అధికారిని అడ్డగించటం (సెక్షన్ 133 : 1 సంవత్సరం వరకు శిక్ష పడవచ్చు), ఎక్స్ చేయటానికి నిరాకరిం- చటం (సెక్షన్ 134; 6 నెలల వరకు శిక్ష పడవచ్చు) మరియు సుంకం ఉల్లంఘన లేక నిషేధాలు (సెక్షన్ 135; ఏడు సంవత్సరాల వరకు శిక్ష పడవచ్చు).

16. పైన చెప్పిన వాటిని పరిగణలోకి తీసుకొంటే, కస్టమ్స్ సుంకం విధించటం, సరుకుల జప్తు మరియు వాటిని దాట వేయటం కోవటం లాంటి పరిణామాలు, లేదా తప్పించ వివిధ శిక్షా పర్యవసానాలు ఈ చట్టం యొక్క ప్రణాళికలో ఇమిడి ఉన్నాయి, చేరతో కలుపుకొని. ఈ చట్టం యొక్క ఉద్దేశ్యాన్ని అంబాలాల్ (ఉల్లేఖించిన కేసులో ఈ న్యాయస్థానం పేర్కొన్న విధంగా, చట్ట వ్యతిరేకంగా దొంగ రవాణ చేసిన సరుకులను భారతదేశంలోకి తీసుకువచ్చినప్పుడు, వాటి విషయంలో కఠినంగా మరియు అత్యంత త్వరితగతిలో వ్యవహరించాలి.

17. పైన పేర్కొన్న విధంగా చట్టం యొక్క ఉద్దేశ్యాన్ని పరిగణలోకి తీసుకుని, ప్రసుత్త వివాదాంశాన్ని నేను చట్టంలోని సెక్షన్ 123 మరియు సెక్షన్ 127 -బి గురించి చర్చిస్తాను .

18. చట్టంలోని సెక్షన్ 123 కొన్ని సందర్భాల్లో ఋజువు భారం గురించి విశదీకరిస్తుంది అది ఈ విధంగా ఉంది

123. "కొన్ని సందర్భాలలో ఋజువు భారం :

(1) ఎప్పుడైతే ఈ సెక్షన్ వర్తించే సరుకులకు సహేతుకమైన నమ్మకంతో అవి దొంగ రవాణా చేయబడుతున్నాయని స్వాధీనం చేసుకున్నప్పుడు, అవి దొంగరవాణా చేయబడలేదు, అనే బుదువు భారం.

(ఎ) ఏ వ్యక్తి యొక్క ఆధీనం నుండి ఆ స్వాధీనం జరిందిందో-

(i) ఏ వ్యక్తి యొక్క ఆధీనం నుండి ఆ వస్తువులు స్వాధీనం చేసుకున్నారో అట్టి వ్యక్తిపై, మరియు

(ii) వస్తువులు ఆధీనంలో ఉన్న వ్యక్తి కాకుండా మరే ఇతర వ్యక్తి అయినా, ఆ వస్తువుల యొక్క హక్కు

దారునిగా అధికారం ప్రదర్శిస్తే, అట్టి వ్యక్తి పై కూడా

(బి) మరి ఇంకే కేసులోనైనా, స్వాధీనం చేసుకున్న సరుకులపై హక్కు ప్రదర్శిస్తే, అట్టి వ్యక్తిపై]

(2.) ఈ సెక్షన్ [బంగారానికి మరియు అట్టి ఉత్పత్తి దారులకు] గడియారాలకు మరియు కేంద్ర ప్రభుత్వం చేత ప్రభుత్వ గెజట ప్రకటన ద్వారా పేర్కొన్న ఏ ఇతర శ్రేణి సరుకులకు వర్తిస్తుంది.

19. ఈ చట్టంలోని సెక్షన్ 127బి అనేది ఒక వ్యక్తి విచారణలో ఉన్న కేసుకు సంబంధించి, కేసుల యొక్క పరిష్కారానికి చేసుకునే దరఖాస్తు ప్రక్రియకు సంబంధించినది. ముఖ్యంగా దీనికి సంబంధించిన మినహాయింపు నిబంధన, సెక్షన్ 123 వర్తించే సంబంధిత సరుకులకు, ఎటువంటి ధరఖాస్తు చేయరాదని చెబుతుంది అది ఈ విధంగా ఉంది.

127.బి. కేసుల పరిష్కారానికై ధరఖాస్తు :

(1) ఎవరైనా ఎగుమతిదారుడు, దిగుమతిదారుడు లేక మరే ఇతర వ్యక్తి. అయినా (ఇక ముందు ఈ అధ్యాయం ప్రకారంగా అర్జీదారునిగా ప్రస్తావించబడతాడు), తమ కేసు పరిష్కారం నిమిత్తం సెటిల్మెంట్ కమిషన్ ముందు దరఖాస్తు చేసుకోవచ్చును, ఇందు నిమిత్తం ఏర్పాటు చేసిన నియమాల ప్రకారంగా మరియు తమ పూర్తి మరియు నిజమైన సుంకం చెల్లించవలసిన బాధ్యత గురించి అంతకు ముందు సంబంధిత అధికారి ముందు వెల్లడి చేయనివి, తను ఆ సుంకం ఎందుకు చెల్లించాల్సి వస్తుందో తెలియజేయాలి, అదనపు సుంకం చెల్లింపు కై తన ఒప్పుకోలు మరియు

అటువంటి ఇతర వివరాలను నియమాల్లో సూచించిన విధంగా, సుంకం విదించదగిన సరుకుల వివరాలతో పాటుగా, తప్పుడు వర్గీకరణ, తక్కువ విలువ కట్టుట వలన తక్కువ ముల్యాకనం జరిగిందని ఒప్పదల మరియు మినహాయింపు ప్రకటన (లేక ఇంకేదైనా) మరియు అట్టి దరఖాస్తు ఇక్కడ చెప్పిన విధంగా పరిష్కరించాలి. అయితే అట్టి దరఖాస్తును క్రింది విషయాలను పరిశీలిస్తే తప్ప స్వకరించలేరు -

(ఎ) దరఖాస్తుదారు సరుకుల ఎగుమతి మరియు దిగుమతికి సంబంధించి ప్రవేశ పత్రము, ఓడ సరుకు పట్టిక సమర్పించాక, ఆయా విషయాల బట్ట ప్రవేశపత్రానికి లేదా ఒక షోకాజు నోటీసు జారీ చేయబడి ఉండాలి.

(బి) తమ దరఖాస్తులో ఒప్పుకున్న అదనపు సుంకం సొమ్ము మూడు లక్షలు దాటినప్పుడు మరియు

(సి) సెక్షస్ 28 ఎబీ ప్రకారంగా విధించిన అదనపు కస్టమ్స్ పన్ను సొమ్ము వడ్డీతో సహా దరఖాస్తుదారు అంగికరించి చెల్లించినప్పుడు.

అంతేగాక ఈ సబ్-సెక్షస్ క్రింద సెటిల్ మెంట్ కమీషస్, అప్పెలెట్ ట్రిబ్యూనల్ లేదా ఏదైనా న్యాయస్థానంలో గాని ఏవైనా కేసులు అనిర్ణీత స్థితిలో ఉన్నట్లయితే ఎటువంటి దరఖాస్తులను స్వీకరించదు :

అందుకు కూడ లోబడి సెక్షస్ 123 వర్తించే సరుకులకు సంబంధించినప్పుడు కూడ ఈ సబ్-సెక్షస్ క్రింద ఎటువంటి దరఖాస్తు స్వీకరింపబడదు లేక మత్తు కారక ఔషధములు మరియు మానసిక ప్రభావకారక పదార్థముల చట్టము, 1965(61 ఆఫ్ 1985)కి సంబంధించిన ఏదైనా నేరానికి సంబందించిన sసరుకులైనప్పుడు": అందుకు కూడ లోబడి కస్టమ్స్ టారీఫ్ చట్టం, 1975 (5 ఆఫ్ 1975) లో వర్గీకరించబడినట్టు ఏవైనా సరుకులకు సబ్-సెక్షస్ క్రింద ఎటువంటి ధరఖాస్తు స్వీకరింపబడదు.

[ఉద్ధాటించబడినది

20. గ్రీస్ ఛానెల్ దాటిన తర్వాత కస్టమ్స్ పరిధిలో విదేశీ మూలాలకి సంబంధించిన వస్తువులను జప్తు చేస్తారు కాబట్టి సెటిల్మెంట్ కోసం ప్రస్తుత కేసులో సెక్షస్ 123 వర్తించదని అర్జీదారు వాదించారు. అర్జీదారు యూనియస్ ఆఫ్ ఇండియా వర్సెస్ సురేష్ రహేజు, 2011 (267) ఈ. ఎల్.

టీ 487 (బొంబాయి) లోని బొంబాయి హైకోర్టు తీర్పుపై ఆధారపడ్డారు, అందులో, సరుకుల యొక్క మూలం పై ఎటువంటి వివాదం లేనప్పుడు, ఆ పరిస్థితిలో సెక్షన్ 123 లో నిర్దేశిత సరుకులకు, సెక్షన్ 127 బి లో ఉన్న మినహాయింపు నిబంధన ఆటంకం కాదని, బొంబాయి హైకోర్టు అభిప్రాయపడింది.

21. అంతేకాక, అర్జీదారు, సెటిల్మెంట్ చేసుకోవటానకి వీలుగా తలుపులు తీసిఉంచటమే శాసననిర్మాణ వర్గ ముఖ్య ఉద్దేశ్యం అని మరియు కేసుల పరిష్కారానికి ఆటంకం కలిగిస్తూ కేసులను పెటల్ -మెంటు చేసుకోనివ్వకుండా ఉండే విధంగా.. ప్రయోజనకరమైన నిబంధనలను కఠినంగా మరియు యాంత్రిక పద్ధతిలో అన్వయించరాదని వాదించాడు.

విశ్లేషణ మరియు తర్కము

22. ఇది శాసనము యొక్క ప్రణాళిక మరియు సరళమైన నిర్మాణం. సెక్షన్ 127బి మరియు 12-3 యొక్క సరళపటనం ద్వారా, కొన్ని నిర్థిష్ట శ్రేణుల సరుకులు సెక్షన్ 127 బి(1) లోని మినహాయింపు నిబంధన ద్వారా సెటిల్మెంట్ కమిషన్ పరిధిలో నుండి నిషేధించబడినదని తెలుస్తుంది. అవి సెక్టర్ 123 లో చెప్పబడిన సరుకులు మరియు ఎస్.డి.పీ.యస్ చట్టంకి సంబంధించిన సరుకులు. అందువలన, పైన చెప్పిన సరుకులేమైనా ఉంటే, సెక్షన్ 127బని ఆశ్రయించలేరు.

23. సడికుల యొక్క మూలం గురించి ఎటువంటి 23. వివాదం లేనప్పటికీ, సెక్షన్ 123 లో పేర్కొన్న సరుకులకు సంబంధించి చట్టంలోని సెక్షన్ 127 బి క్రింద సెటిల్ మెంట్ వర్తించదు, ఎందుకంటే ఇది ప్రస్తుత కేసుల కేసులో వాదించినట్లుగా, సెక్షన్ 135 క్రింద వచ్చే సుంకం ఎగవేత వంటి కొన్ని నేరాలను చేసి తప్పించుకున్నవారిని వారిని శిక్షించేందుకున్న శిక్షా పర్యవసానాల చట్ట బద్ధమైన పథకానికి విరుద్ధం.

24. అందువల్ల శాసన నిర్మాణ వర్గ ఉద్దేశ్యం అన్ని కేసులు సెటిల్మెంట్ ద్వారా పరిష్కరిం చటమనే అర్జీదారు యొక్క వాదన తగినది కాదు.

25. అంతేకాకుండా, సెక్షన్ 127B దాని అనువర్తనాని నిర్దిష్ట షరతులను నిర్దేశిస్తుంది మరియు మినహాయింపు నిబంధన పెటల్ మెంట్ చేపట్టలేని సరుకుల శ్రేణలను తెలియజేస్తుంది. దీనిని బట్టి

చూస్తే సెక్షన్ 127B అన్ని శ్రేణుల సరుకులకు వర్తించ దని అర్థమవుతుంది. ఈ క్రింద సూచించిన పరిస్థితులలో మాత్రమే సెటిల్మెంట్ కమిషన్ ముందు దరఖాస్తు చేయాలి :

(ఎ) దరఖాస్తుదారు సరుకుల ఎగుమతి మరియు దిగుమతికి సంబంధించి ప్రవేశ పత్రము, ఓడ సరుకు పట్టిక సమర్పించాక ఆయా విషయాల బట్టి ప్రవేశ పత్రానికి లేదా ఓడ సరుకు పట్టికకు సంబంధించి తగిన అధికారిచే ఒక షోకాజు నోటీను జారీ చేయబడి ఉండాలి ;

(బి) తమ దరఖాస్తులో ఒప్పుకున్న అదనపు సుంకం సొమ్ము మూడు లక్షలు దాటినప్పుడు మరియు

(సి) సెక్షన్ 24 ఎబి ప్రకారంగా విధించిన అదనపు కస్టమ్స్ పన్ను సొమ్ము వడ్డీతో సహా దరఖాస్తుదారు అంగీకరించి చెల్లించినప్పుడు.

(డి) సెక్షన్ 127 బికి ఉన్న మినహాయింపు నిభందన వర్తించదు.

అంతేకాకుండా, పైన చర్చించిన విధంగా, చట్టం యొక్క పథకంతో XVIవ అధ్యాయం క్రింద పేర్కొన్న నేరాలకు, జరిమానాల చెల్లింపు మరియు/ లేక జైలు శిక్ష ఉంటుంది. చట్టంలోని అన్ని నేరాలు, సెక్షన్ 127-బి క్రింద సెటిల్మెంట్ కమిషన్ ముందు ప్రవేశపెట్టటానికి చేస్తే అనుమతించకూడదు. సెక్షన్ 127 బి లోని మినహాయింపు నిబంధన, సెక్షన్ 123 లో చెప్పబడిన కొన్ని సరుకులు మరియు మానసిక ప్రభావకరక పదార్థముల చట్టము, 1985 క్రింద నిషేదించబడిన సరకులు గురించి శాసన నిర్మాణ వర్గపు ఉద్దేశ్యం అనవసరమై పోతుంది. ముఖ్యంగా, తదనుగుణంగా అర్థాన్వయం గనుక స్వీకరించినట్లయితే, సెక్షన్" ప్రకారం భారతదేశ భద్రత పరిరక్షణ నిమిత్తం కొన్ని రకాల సరుకులను దిగుమతిని విషేధించే అధికారం, సెక్షన్ 105 క్రింద అరెస్ట్ చేసే అధికారాలు . సెక్షన్ 108 క్రింద సమన్లు జారీ చేసే అధికారం, సెక్షన్ III క్రింద జప్తు మరియు సెక్షన్ 132 నుండి సెక్షన్ 135 వరకు నేరాలకు సంబంధింబ జైలు శిక్ష విధింపు, వీటికి వర్తించలేము, అందు వలన, ఆయా చట్ట నిబంధనలు చెల్లవు. అర్జీదారు అర్థించిన విధంగా ఇటువంటి అర్థాన్వయం వల్ల ఒక వ్యక్తి సెక్షన్ 127 బి క్రింద ఆశ్రయం తీసుకొని. ప్రకటన చేయకుండా సరుకులను దిగుమతి చేసుకొని తద్వారా జప్తు మరియు నేర అభియోగం నుండి తప్పించుకోవచ్చు. కఠిన నేర అభియోగానికి విఘాతం కలుగుతుంది.

ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు తీసుకున్న అభిప్రాయానికి భిన్నంగా, బొంబాబు హైకోర్టు నిర్ణయం తీసుకుంది.

26.1.అడిషినల్ కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ రామ్ నివాస్ వర్మ, 2015 ఎస్.సీ.సీ, ఆస్ లైస్ ఢిల్లీ 11542– (ఢిల్లీ హైకోర్టు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం) లో ప్రతివాది నుండి 6452 గ్రాముల బంగారం స్వాధనం జరిగింది. అతను గ్రీస్ ఛానల్ ను దాటుతుండగా కస్టమ్స్ అధికారి అడ్డుకున్నాడు. సెక్షస్ 123 వర్తించే నరుకులకు నెటిల్మెంట్ కోసం దరఖాస్తు చేసుకునే వీలు లేదని కోర్ట్ స్పష్టం చేసింది.

26.2. కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ అవినాష్ దవార్ మరియు ఇంకొకరు, 2015 ఎస్.సీ.సీ. ఆస్ లైస్ ఢిల్లీ 13875 (ఢిల్లీ హైకోర్టు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం)లో, అక్రమ దిగుమతులను అంగీకరించినందున బుజువు భారం బదిలీ కాదని సెటిల్ మెంట్ కమిషస్ అభిప్రాయపడింది. కోర్టు ఆ ఉత్తర్వ్య కొట్టవేస్తూ. నిబంధనలు సాధారణ పఠనంతో, సెక్షస్ 123 వర్తించే, ప్రత్యేకంగా జాబితాలో చేర్చబడిన వస్తువు "బంగారం' గురించి సెక్షస్ 127 బి క్రింద దరఖాస్తు చేయలేరు అన్నారు.

26.3. రామ్ విలాస్ వర్మ (ఉల్లేఖించిన) మరియు అవినాష్ దేవార్ (ఉల్లేఖించిన) తీర్పులను కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ వర్సెస్ "జ్యోత్స్నచీకర్సల్ మరియు ఇంకొకరు 2019 ఎస్.సీ.సీ. ఆస్ లైస్ ఢిల్లీ 6574 (ఢిల్లీ హైకోట్ట ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం) లో అనుసరిస్తూ ప్రతివాది వద్ద నుండి 6 బంగారు కడ్డీలను స్వాధీనం పరుచుకున్నాడు. దిగుమతి చటిలోగాని లేక కస్టమ్స్ జాగాలో గాని ఎటువంటి ప్రకటన లేక వెల్లడి చేయలేదు. కోర్ట్ ఈ రెండు నిబంధనలు ఉమ్మడి పఠనం తర్వాత సెక్షస్ 113(2)లో ఉన్న సరుకుల కేసులు కమిషస్ వరిధిలో పరిష్కారం చేయలేరని స్పష్టం చేసింది.

24.4. పైన పేర్కొన్న కేసులలో ప్రముఖంగా కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ పక్సెస్ అశోక్ కుమార్ జైస్, 2013 (211) ఈ ఎల్ టీ (ఢిల్లీ) లో ఢిల్లీ హైకోర్టు యొక్క తీర్పును చర్చించారు, అందులో గడియారాల స్వాధీనం గురించి 127 బి సెటిల్మెంట్ దరఖాస్తుని స్వీకరించిన పరిస్థితిని, ఆ తీర్పులో సెక్షస్ 123 మరియు అందులోని పర్యవసాన నిషేధాన్ని విస్మరించారని విశ్లేషించారు.

26.5 ఇక్కడ ప్రముఖంగా గుర్తు చేసుకోవలసినది ఏమిటంటే, సురేష్ రహేజా (ఉల్లేఖించిన) లో ఆ కేసు యొక్క అంశాలు మరియు పరిస్థితులను పరిగణించి, వాదం చేసారు, అందులో మొత్తం సామాను, గడియారాలతో సహా తడిసిపోయి, వరదల వల్ల ప్రభావితం అయ్యాయి.

27. ప్రస్తుత కేసులో, ది 05.10.2022 నాడు వాది ఢిల్లీ విమానాశ్రయంలో గ్రీస్ ఛానెల్ దాటుతుండగా కొన్ని సుంకం విధించతగ్గ సరుకులతో పాటుగా విదేశీ మూలాలు గల గడియారాలతో దర్యాప్తు అధికారులకి పట్టుబడ్డాడు. చట్టంలోని సెక్షణ్ 123 లో ఉన్న సరుకుల శ్రేణుల్లో గడియారాలు ఒకటి - సెక్షన్ 123 వర్తించే సరుకులను స్వాధీనం చేసుకోవటం వల్ల, సెటిల్మెంట్ కమీషన్ ను ఆశ్రయించేందుకు ఆటంకం ఏర్పడింది . ఈ విషయాన్ని చట్టరోల్యా తగిన చర్యల్ల నిమిత్తం న్యాయనిర్ణయ అధికారులకు పంపేందుకు సముచితమైనది

32వ అధికరణ ప్రకారం రిట్ పరిధి

28. ఈ వివాదం నేను చట్ట యోగ్యతలపై వరిశీలించాను. అయినప్పటికీ, వాది భారత రాజ్యాంగంలోని 32 వ అధికరణను ఉపయోగించటం వల్ల నేను ప్రస్తుత విచారణ యొక్క కొనిసాగింపు యోగ్యతను కూడ పరిగణలోకి తీసుకోవాలి .

29. ఈ కోర్ట్ కి, రాజ్యాంగంలోని 32 వ అధికరణ ప్రకారం ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు, విస్తృత అధికారాలుంటాయనేది, సుప్రతిష్ఠితమైన చట్టం. అయితే, అటువంటి జోక్యం ఒక్కొక్క కేసు ఆధారితంగా మరియు కేవలం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు మాత్రమే ఆ ప్రశ్న తలెత్తుతుంది.

30. నార్తర్న్ కార్పోరేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1990) ఎస్.సీ.సీ. 239 (ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం) లో ఈ న్యాయస్థానం 32 వ అధికరణ క్రింద కస్టమ్స్ చట్టం యొక్క విబంధనలు అమలు గురించి ధాఖలైన అర్జీ పరిగణలో తీసుకున్నప్పుడు, అర్జీదారుకు దిగుమతి చేసుకున్న ఎటువంటి, సరుకులనైచ అనుమతి ఇచ్చేందుకు ప్రాథమిక హక్కు లేదన్నారు అంతేకాకుండా, ఈ చట్టం లోని నిబంధనల అమలు ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నందున, పారుడు రాజ్యంగంలోని 32వ అధికరణను ఆశ్రయిస్తున్నాడనటం సబబు కాదన్నారు. అందువలన తిరస్కరించటమైనది.

31. దలిప్సింగ్ వర్సెస్ యు.పి. రాష్ట్రం మరియు ఇంకొందరు., (2010) 2 ఎస్.సీ.సీ. 114 (ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం), అన్ని వాస్తవాలను ముందుకు తీసుకువచ్చి మరియు తగిన ఉపశమనం కోరే - అనివార్య స్వభావాన్ని పునరుద్ఘాటించబడింది .

32. వాడి రిట దరఖాస్తు నెం. 55/2023 ద్వారా మాండ- మస్ రిట్ దాఖలు చేసి ఈ కోర్ట్ ను విచారణలో

ఉన్న ఖైదీలకు ఇంటి భోజనం సదుపాయం అర్థిం చాడు (ఈ ప్రశ్న ఇతర రిట్ ధరఖాస్తులతో ఈ కోర్టు ముందు పెండింగ్ లో ఉంది) కేవలం, తర్వాతే ఒక వాజ్యకాలీన దరఖాస్తు ద్వారా ప్రస్తుత వివాదం యొక్క యోగ్యతలపై ఉపశమనం కోరాడు అనగా, ప్రతివాది నెం. 2 (కస్టమ్స్ అధికారి) కి కస్టమ్స్ చట్టం, 1962 లోని సెక్షన్ 127 క్రింద సెటిల్మెంట్ కొరకు ఆదేశం కోరాడు.

33. నా దృష్టిలో వాది ప్రత్యా మ్నాయ పరిష్కారాలను. ఎంచుకోక పోవటం దురుద్దేశ్యంతో కూడుకున్నది కాకపోవచ్చు కాని, అతను ఎంచుకున్న ఈ విధానం నిష్కారణమైనది మరియు అవాంఛనీయ మైనది. ప్రాథమిక హక్కుల ఉల్లంఘన ఉపశమనం ముసుగులో, ప్రస్తుత ఐ.ఏ దాఖలు చేసి, చట్టం ప్రకారం చట్ట బద్ధ స్వభావం గల ఉపశమనం అనగా, నెటిల్మెంట్ కోసం పెట్టుకున్న దరఖాస్తు నిర్ణయం తీసుకోమంతున్నాడు.

34 ఈ వ్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు ప్రాథమిక హక్కు ఆశ్రయం తీసుకోవటాన్ని, వాది యొక్క ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిన కేసుల్లో మాత్రమే అనుమతించాలి. ఇక్కడ, అటువంటి ఉల్లంఘనేమి జరగలేదు . కస్టమ్స్ శాఖ రాజ్యాంగ ఆదేశాన్న ఉల్లంఘించే విధంగా వ్యవహరించినట్లు ఏ విధమైన ఆధారాన్ని నమోదు చేయలేదు.

35. అందువలన పైన చెప్పిన విషయాల పరిక్షిణలోక తీసుకొని, ప్రస్తుత దరఖాస్తుకు నిర్వహణ యోగ్యత లేదని కొట్టివేయబడింది. ఇంకా బాగ గుర్తుంచుకోవలసినదేమిటంటే 32వ అధికరణ క్రింద అధికారాన్ని ఉపయోగించేటప్పుడు, సువ్యవస్థితమైన సూత్రాలను వంచించే ఎటువంటి పద్ధతిని ప్రోత్సహించకూడదు పైన పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తుతో పాటుగా వ్యాఖ్యకాలీన దరఖాస్తును పరిష్కరించటమైనది.

.... జె (సంజయ్ కరోల్)

తేదీ : 4, మే, 2023

ప్రదేశం : న్యూఢిల్లీ, అనువాదం : (డాక్టర్. కల్యాణి గొల్లపూడి)